# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 30
సెప్టెంబర్ 2024, పేజీలు 04


# మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తు పనులు పూర్తి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి





**ఆసిఫాబాద్ ప్రతినిధి**
**29 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని వాంకిడి మండలంలో గల సవాతి, దాబా గ్రామ పంచాయతీల మధ్య గల దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తు పనులు పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో వరద నీటి కారణంగా ఈ పైప్ లైన్ దెబ్బతిని సంబంధిత గ్రామాలకు త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తగా ఆసిఫాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ ఈ. ఈ., మండల పంచాయతీ అధికారులతో కలిసి సమస్యను పరిశీలించడం జరిగిందని, గ్రామాలకు త్రాగునీటి సరఫరా పునరుద్ధరించేందుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే

### - బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. ఈ సందర్భంగా తాండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.



గ్రామాలలో ప్రజలంతా అనారోగ్య బారిన పడి విష జ్వరాలతో ఇబ్బందులు పడతా ఉంటే ఎమ్మెల్యే హైదరాబాద్‌లో ఉంటూ సమస్యలను గాలికి వదిలేసదని అన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణ సరిగా లేకపోవడం గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం డ్రైనేజీ క్లీన్ చేయకపోవడం వలన ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో గత ఎమ్మెల్యే మాదిరిగానే ఈ ఎమ్మెల్యే విఫలం అయ్యాడని అన్నారు.రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.తాండూర్ మండలంలోని ఐబి సెంటర్ లో కూరగాయల సంత వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సభ్యత నమోదు పై మండల సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతంగా కొనసాగుతుందని మండలంలో సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,సభ్యత్వ నమోదు కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి,సభ్యత్వ నమోదు జిల్లా కోకన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్,ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి,సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,తుకారాం,రామగౌని మహీధర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,మండల ఉపాధ్యక్షులు సిద్ధం మల్లేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్,మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, బిజెపి నాయకులు మద్దెర్ల శ్రీనివాస్,దుర్గ చరణ్, తుపాకుల చంద్రయ్య ఆవుల చందు,నాగభూషణం,పుప్పాల మహేష్,సతీష్,శ్రావణ్,తిరుమలేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో అడుగడుగునా కబ్జానే...

### - బెల్లంపల్లి ఎస్బిఐ పక్కన నాలాను మూసివేసే కబ్జాకు యత్నం - తెలిసిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు.
### - భారీగా ముడుపులు ముట్టాయంటూ ఆరోపణలు.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో అడుగడుగునా కబ్జాలు చేయడం కామన్ అయిపోయింది. కోట్లాది విలువైన భూములను అధికారులు ముడుపులు తీసుకొని అప్పనంగా కబ్జాదారులకు అప్పజెప్పున్నారన్న వాదనలు బెల్లంపల్లిలో భారీగా వినిపిస్తున్నాయి. బెల్లంపల్లి పట్టణంలోని నడి ఒడ్డున ఎస్బిఐ పక్కన నాలాను మూసివేసి కబ్జాకు పెత్తనం జరుగుతున్న తెలిసినప్పటికీ కూడా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి అనుమతులు లేకుండా బెల్లంపల్లి మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధుల అండదండలతో కబ్జాలు అడ్డు అదుపు లేకుండా సాఫీగా సాగిపోతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం నాలాలపై, చెరువు శిఖం భూమిలో కాలువల పక్కన ఉన్న నిర్మాణాలను ఖాళీ చేపిస్తూ, కూలగొడుతున్న గుల్లంపల్లి మున్సిపాలిటీలో మాత్రం, నాలాల పక్కన చెరువుల పక్కన పిలుస్తున్న నిర్మాణాలకు అధికారుల అండదండలుగా నిలుస్తున్నారన్న ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. కోట్ల విలువైన భూములను అధికారులు ముడుపులు



తీసుకుంటూ, ప్రజాప్రతినిధులు అండదండలతో కబ్జాలకు అండగా ఉంటున్నారన్న ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఇలాంటి కబ్జాలకు, ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



# ఉద్యమకారులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలి

**నిర్మల్ సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

అసలైన ఉద్యమకారులకు రాష్ట్రంలో గుర్తింపు లభించడం లేదని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో పోరాటం చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వం గుర్తించలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి సముచిత ప్రాధాన్యం కల్పించాలని కోరారు.



# జాతీయ స్థాయి కరాటే పోటీలలో గీతం ప్లే స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**భైంసా టౌన్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో స్పోర్ట్స్ కరాటే దు అసోసియేషన్ ఆధ్వర్యంలో సెన్సాయ్ చుక్కా ధర్మరాజు జ్ఞాపకార్థం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో భైంసా పట్టణంలోని గీతం ప్లే స్కూల్ పాఠశాల విద్యార్థులు బంగారు,వెండి,కాంస్య పతకాలతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వైశాలిని రెడ్డి,పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు కదార్ల హరిప్రసాద్, విజయ భాస్కర్,రజినీకాంత్,వినోద్,సంజీవ్,జ్ఞానేశ్వర్ అభినందనలు తెలియజేశారు.



### ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో

# మెగా వైద్య శిబిరం

**జన్నారం, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం చింతలపల్లి లో ఆదివారం ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో చాలామందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు



అందజేశారు. తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని గ్రామ పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా స్త్రీ వైద్య నిపుణురాలిని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ శిబిరంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మగ్గిడి తిరుపతి, హాస్పిటల్ ఇన్చార్జి రాము, అజ్మత్ ఖాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేర్క్స్ పై ఐటి మాఫీ, సొంతింటి కల నెరవేర్చి కార్మికుల మన్ననలు పొందండి

### - సిఐటియు బ్రాంచ్ ఉపాధ్యక్షులు: రామగిరి రామస్వామి

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ లోని యూనియన్ ఆఫీసులో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి బ్రాంచ్ కార్యదర్శి అల్లి.రాజేందర్లు మాట్లాడుతూ.. గత సంవత్సరం లాభాలపై గుర్తింపు సంఘం ప్రతిపక్షంలో ఉండగా 35% వాటా కొరకు డిమాండ్ చేసి 33 శాతం ఇప్పించడం, పన్నులు పోగా తీసివేసిన లాభాలపై వాటాను చెల్లించకుండా సగం లాభాలు పక్కకు పెట్టి మిగతా లాభాలపై పంచడాన్ని కార్మికులందరూ జీర్ణించుకోలేకపోతున్నారని ఈ విషయంలో గెలిచిన సంఘాలు విఫలమైనాయని అన్నారు. 2021-22 లో యాజమాన్యం విడుదల చేసిన కరపత్రానికి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు విడుదల చేసిన కరపత్రానికి తేడాలు ఉన్నాయని అవి గమనించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా యాజమాన్యం లాభాలపై కార్మికుల్లో ఉన్న అశాంతిని పోగొట్టడానికి గతంలో కరపత్రం విడుదల చేసిన ఆనవాయితీ ప్రకారం ఈసారి గత 10 సంవత్సరాల లాభాల లెక్కలను విడుదల చేసి కార్మికులకు తెలియజేయాలని అన్నారు. 10 నెలల క్రిందట గెలిచి నెల కింద గుర్తింపు పత్రం తీసుకున్న కూడా ఇప్పటివరకు స్ట్రక్చరల్ సమావేశాల జాడలేదని మీకున్న కాలపరిమితి కేవలం 2 సం.రాలేనని అందుకే మొదటి సమావేశంలోనే కార్మికులకు అలవెన్సుపై ఐటి మాఫీ,సొంతింటి కల వంటి డిమాండ్లను నెరవేర్చి కార్మికుల మన్ననలు పొందాలని డిమాండ్ చేశారు. ఏరియాలో అనేక సమస్యలు ఉన్నాయని కేకే ఓసి తో పాటు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్ లేని కార్మికులకు మున్సిపాలిటీ ప్రకారం ఇంటికిరాయి, కాసిపేట 1,2 గనులకు వెళ్లడానికి ఓసి పక్కనుండి వేసిన రోడ్డు వెంబడి లైటింగ్ ఏర్పాటు చేయడం వంటివి ప్రాతినిధ్య సంఘంగా ఉన్నప్పటినుండి విఫలమయ్యారని, ఇప్పుడైనా గుర్తింపు సంఘంగా ఇలాంటి పెండింగ్లో ఉన్న సమస్యలపై స్ట్రక్చర్ సమావేశాలు తొందరగా నిర్వహించి పరిష్కరించాలని ఇతర సంఘాలను విమర్శించడంలో చూపే శ్రద్ధ స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యలు పరిష్కరించడంలో చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంక వెంకటేష్, జి.విద్యాసాగర్, కె.చైతన్యరెడ్డి, ఎల్ రమేష్, ఎ అభిలాష్ లు పాల్గొన్నారు.



## వైద్యం వికటించి వివాహిత మృతి

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలోని పి ఎం పి వైద్యం వికటించి ఒక వివాహిత నిండు ప్రాణాలు కోల్పోయింది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం నస్పూర్ నాగార్జున కాలనీ కి చెందిన చింతం శ్రీలత (24) కు గత రెండు రోజులుగా జ్వరం వస్తుండడంతో స్థానికంగా ఉండే పి.ఎం.పి దగ్గరకు వెళ్లారు, సదరు పి ఎం పి పారాసిటమాల్ ఇంజక్షన్, అనంతరం మరో ఇంజక్షన్ వేయడంతో బాధితురాలు చలితో బాధపడుతూ, వాంతులు విరోచనాలై మరింత అస్తవ్యస్తకు గురైంది. దీంతో ఆమె భర్త రాజు మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు, పరిస్థితి విషమించిందని కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పినారు. కరీంనగర్ లో వైద్యులు పరిస్థితి విషమించిందని, హైదరాబాద్ తీసుకెళ్ళమని, వైద్య పరీక్షలు చేయగా ఆదివారం సుమారు సాయంత్రం ఐదు గంటలు డాక్టర్ బ్రెయిన్ డెడ్ అయిందని వివాహిత కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

### కరాటే పోటీలలో కాంస్య పతకాన్ని

## సాధించిన సంస్కార్ పాఠశాల విద్యార్థి

**భైంసా టౌన్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లాలోని తిరుమల గార్డెన్స్ లో సెన్సాయ్ చుక్కా ధర్మరాజు జ్ఞాపకార్థం జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో భైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాల విద్యార్థి శ్రీరాముల కృషిక అండర్ -8 కరాటే విభాగంలో నాలుగవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది.ఈ పతకాన్ని తెలుగు రాష్ట్రాల జె కె ఎ చీఫ్ సెన్సయ్ రాపోలు సుదర్శన్,నిర్మల్ జిల్లా అధ్యక్షులు కొండ శ్రీకాంత్ అందించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలు,ఆత్మరక్షణ విద్య అయిన కరాటే,యోగా వంటివి నేర్పడం వలన ఆరోగ్యంగా ఉంటూ చదువులో రాణిస్తారని అన్నారు.

### శ్రీ మిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

**కాగజ్నగర్ టౌన్,సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

ఫాదర్ నగరం మండలంలోని రేగు లగూడ గ్రామంలో ఆదివారం శ్రీ మిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో గిరిజనులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం వ్యవస్థాపకుడు సుంకరి తిరుపతి మాట్లాడుతూ మేము స్థాపించిన సేవా సమితి ఆధ్వర్యంలో పేద ప్రజలకు తమ వంతుగా వస్తువులా రూపంలోనైనా దుస్తుల రూపంలో నైనా సహాయం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి మంజుల,ప్రధాన కార్యదర్శి ఘౌటి ప్రభాకర్,మహిళా అధ్యక్షురాలు పొన్నం స్రవంతి, కమలాకర్ ,శ్రీ లక్ష్మీ రాంగోపాల్, సహాయ కార్యదర్శి పులి శెట్టి వినోద్,జాడీ ఇంద్ర, పద్మావతి దేవేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



### గిరిజన గ్రామాలు పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే

**బజార్ హత్నూర్, సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**



బజార్ హత్నూర్ మండలంలోని నక్సలైట్ ప్రబావిత ప్రాంతం ఉమర్డ, డేడ్రా మరియు మాన్కాపూర్ గిరిజన గ్రామాలలో ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సందర్శించారు. గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఉమర్డ, డేడ్రా గ్రామంలో మంజూరు అయిన బాల వికాస్ మినరల్ వాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు.



అనంతరం మాన్కపూర్ గ్రామానికి వాగులు దాటుతూ చేరుకొని గ్రామస్తులతో ముచ్చటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీ కష్టాలను, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భూతాయి నుంచి డేడ్రా 1 కోటి 75 లక్షలు మరియు డేడ్రా నుంచి మాన్కపూర్ వరకు 1 కోటి 55 లక్షలు మరియు భూతాయి కె నుంచి ఉమర్డ వరకు 3 కోట్ల 77 లక్షలు మరియు భూతాయి కె నుంచి గిరిజాయ్ వరకు 1 కోటి 10 లక్షలతో బీటీ రోడ్లు మంజూరు చేశారని వాటిని ఈ దసర తర్వాత కచ్చితంగా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

### శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అలరించిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీకి చెందిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్ట్స్ కల్చరల్ అకాడమీ తరపున శనివారం జరిగిన శ్రీ తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నామయ్యా సంగీత నృత్య వైభవం-2024.విశ్వ సంస్కృతి నంది పురస్కారాలు-2024 కార్యక్రమం లో రామకృష్ణాపూర్ లోని బిఎల్ అల్ఫోన్సా కాన్వెంట్ హైస్కూల్లో నిర్వహిస్తున్న సమీక్ష ఆర్ట్స్ అకాడమీ కి చెందిన విద్యార్థుల కూచిపూడి నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గెస్ట్ ఆఫ్ హెూనౌర్స్.సముద్రాల వేణుగోపాల్ చర్య ఎక్స్ మినిస్టర్.ఇండియన్ పొలిటీషన్,కె.ప్రత్యుష ఫేమస్ మూవీస్ సీరియల్స్ యాక్టర్, సుజాత ఫేమస్ సీరియల్స్ యాక్టర్, మాలక్పేట్ శైలజ ఫేమస్ ఫిలిం యాక్టర్ సీరియల్స్ యాక్టర్,దొర సాయి తేజ కంటెంట్ క్రియేటర్,సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మెర్సీ రాణి సారథ్యంలో పిల్లల అందరి నృత్య నాట్యప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో ప్రదర్శన అనంతరం గురువులకు , విద్యార్థులకు ముఖ్య అతిథులతో ఘనంగా సన్మానసత్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గురువులు, చిన్నారులు. సమీక్ష, ఆశ్లేష, అనుశ్రీ, అభిజ్ఞ, తన్మయి, దీక్షిత, అమూల్య, సాయి వర్షిని, హారిక, గాయత్రి ,శ్రీ వైష్ణవి, రవిశ్రేణి, మను శ్రీ , శ్రీ పలాస, వర్షిత, అక్షయ, వరలక్ష్మి, వేర్నిక, మాధవి,సాయి శ్రీ వర్ష, అలాగే తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సిరికొండలో కుల బహిష్కరణ అవాస్తవం

### - అందరం ఒకటేనని తీర్మానం.

### - కుల బహిష్కరణ జరగలేదని ఏకగ్రీవంగా తీర్మానం

**సిరికొండ సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో ముదిరాజ్



సామాజిక వర్గంలో జరిగిన చిన్నపాటి పొరపాట్లను గోరంతలుగా చేస్తూ కుల బహిష్కరణ జరిగిందంటూ సోషల్ మీడియాతో పాటు ఇతర మీడియా లలో వార్తలు రావడాన్ని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ, సిరికొండ మండల గౌరవ అధ్యక్షులు ఓరుగంటి పెంటన్న,రాము ముదిరాజులు తీవ్రంగా ఖండించారు .ఈ మేరకు ఆదివారం సిరికొండ గ్రామాన్ని సందర్శించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నేతలు గ్రామంలో జరిగిన వాస్తవాలను తెలుసుకుని సంఘ భవనంలో సమావేశమై తామంతా ఒకటేనని తమలో చిన్నపాటి భేదాభిప్రాయాలు వచ్చాయి తప్ప ఎలాంటి కుల బహిష్కరణ జరగలేదని ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ సందర్భంగా సలేంద్ర శివయ్య ముదిరాజ్, బొజ్జ నారాయణ, సిరికొండ మండల గౌరవ అధ్యక్షులు ఓరుగంటి పెంటన్న, పట్టణ అధ్యక్షులు దారవేణి రాము ముదిరాజ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గంలో అతిపెద్ద జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గంలో చిచ్చులు రేపడానికి కొందరు చేస్తున్న ప్రయత్నాల్లో భాగమే కుల బహిష్కరణ అంటూ తమలోని కొందరి చేత చెప్పించార ని ఇది ఎంత మాత్రం సరికాదని స్పష్టం చేశారు. మీడియాలో సోషల్ మీడియాలో బాధిత కుటుంబాలు ఆవేశపూరితంగా కొంత ఉద్వేకానికి గురై కొంత మీడియా ద్వారా ప్రకటించినప్పటికీ అందులో ఏమాత్రం వాస్తవం లేదని సంఘం స్పష్టం చేశా రు. గ్రామంలో ప్రతినెల జరిపే పొదుపు(చిట్టి )విషయంలో భేదాభిప్రాయాలు వచ్చి పొదుపులో ఉంటే ఉండండి లేకుంటే మీ ఇష్టం అన్నదానిని కుల బహిష్కరణగా చిత్రీకరించి ప్రచారం చేయడం సరి కాదని ఈ విషయంలో సభ్య సమాజం తలదించుకునేలా తమ సామాజిక వర్గంలో ఎలాంటి భేదాభిప్రాయాలకు తావు లేదని స్పష్టం చేశారు. తమను బహిష్కరించారని ఆరోపించిన వారితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న కంచం లక్ష్మణ్ ఓరుగంటి పెంటన్న , కంచం శ్రీనివాస్, కంచం వెంకటేశ్వర్ల సమక్షంలోనే కుల పెద్దలందరూ ఒక్కటిగా తీర్మానం చేస్తూ జాతి ఐక్యతకు ముందుకు రావడం పట్ల మహాసభ రాష్ట్ర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఏవైనా బేదాభిప్రాయాలు ఉంటే వెంటనే సంఘానికి తెలియజేయాలని అనవసరంగా మీడియాకు ఎక్కడం వలన సమాజంలో ముదిరాజు జాతికి పెరుగుతున్న ఆదరణ గొప్పతనం ప్రమాదంలోపడే అవకాశం ఉందని తెలిపారు .గ్రామంలో ఇకముందు ఎవరింట ఎలాంటి శుభకార్యాలు జరిగిన అందరూ కలిసికట్టుగా జరుపుకుంటామని నిశ్చయించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ధారవేణి రాము ప్రధాన కార్యదర్శి దార్శ రవి ఉపాధ్యక్షులు సలేంద్ర రాజు జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మెన లక్ష్మన్న, సిరికొండకు చెందిన నాయకులు ఓరుగంటి పెంటన్న ముదిరాజ్, ఎగ్గిడి మల్లేష్, ముదిరాజ్ సంఘం సిరికొండ మండల నాయకులు బిజెపి మండల అధ్యక్షులు బోయినవాడ్ అమోల్ ముదిరాజ్,ఆవులపల్లి మాజీ సర్పంచ్ అయినవేని రాజు, పట్టణ నాయకులు కొండ వెంకటి ఇతర కుల పెద్దలు పాల్గొన్నారు.




## రైతు వేదికకు తాళం వేసి నాలుగేళ్ల జీతాన్ని చెల్లించాలని ధర్నాకు దిగిన భూ యజమాని

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 29, సూర్యా మేజర్ న్యూస్**

మండలం రుద్రాపూర్ గ్రామంలోనీ రైతు వేదికకు భూమి దానం చేసిన రైతు దుర్గం వేంకటి ఆదివారం రైతు వేదిక కు తాళం వేసి నిరసన తెలిపారు. అతనికి గ్రామస్తులు మద్దతు గా నిలిచారు. రైతు



దుర్గం వెంకటి మాట్లాడుతూ తన సొంత భూమిలోనీ 97/175/1/1/4 సర్వేనెంబర్ గల 0-10 గుంటల భూమిని పాలకుల, అధికారుల సమక్షంలో దానంగా చేయడం జరిగిందన్నారు. రైతు వేదిక శిలాఫలకంపై అమ్మ నాన్న పేర్లను పెట్టాలని, ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చి బండ్ పేపర్లో



రాసి ఇచ్చినందుకు నా భూమిని దానం చేశాను అన్నారు. రైతు వేదిక శిలాఫలకంపై అమ్మ నాన్న పేర్లు ఇంకా రాయలేదు, అటెండర్ ఉద్యోగం ఇచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఒక్కసారి కూడా జీతం రాలేకపోవడంతో కోపం ఉద్రుక్తమై నిరసనగా తెలిపాను అన్నారు. ఆదివారం రైతు వేదికకు తాళం వేయడం జరిగిందనీ, నాకు న్యాయం జరిగే వరకు ఏ అధికారులు కానీ పాలకులు కానీ రైతు వేదికకు రాకుండా అడ్డుపడతానని తెలిపారు. నాలుగు సంవత్సరాల జీతంను వెంటనే చెల్లించాలి. శిలాఫలకంపై అమ్మ నాన్న పేర్లను రాయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ నాకు న్యాయం జరగకపోతే మరణమే శరణం అని తెలిపారు. గ్రామస్తులు భూ యజమాని దుర్గం వెంకటికి మద్దతు పలికారు. బాధితుడునికి న్యాయం జరగకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

### ఏవో రామకృష్ణ ను వివరణ కోరగా

బదిలీ అయిన ఏఈఓ విజయ్ సమక్షంలో రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తానని ఏవో రామకృష్ణ తెలిపారు.

### తలమడుగు మండల అంజనీపుత్ర

## మెగా ఫ్యామిలీ నూతన కమిటీ ఎన్నిక

**తలమడుగు సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్:**

శ్రీ అంజనీపుత్ర మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ ఆదిలాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ప్రతి సేవా కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ సేవా సమితి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు శ్రీరాం అనిల్, పర్వతనేని శ్రీనివాస్,వినయ్, రవితేజ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ త్వరలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ మండల కమిటీలను పూర్తి చేస్తాం అని తెలిపారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరిన విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి

**మంచిర్యాల టౌన్,సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చేతుల మీదుగా విశ్వబ్రాహ్మణ



సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో పలువురు విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమం లో నస్పూర్ కార్పెంటర్ సంఘం గౌరవ అధ్యక్షులు తొలి కుంట్ల శ్రీనివాస చారి,పట్టణ అధ్యక్షులు సజ్జనకు జగదీశ్వర చారి,ప్రధాన కార్యదర్శి- తాటికొండ రాజేశం



చారి,కోశాధికారి మాటూరి సత్యనారాయణ చారి,ఉపాధ్యక్షులు-శ్రీమంతుల రాజవీరు చారి,స్వర్ణకార సంఘం నస్పూర్ మాజీ అధ్యక్షులు శ్రీరామోజు సంతోష్ చారి,స్వర్ణకార సంఘం వ్యవస్థాపకులు తొలి కుంట్ల రాజా చారి,జిల్లా నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి,శ్రీరామోజు రాజా మొగిలి చారి,జిల్లా అధ్యక్షులు మట్టల రమేష్ చారి,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మియాపురం వీరాచారి,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ కార్యక్రమానికి విశేష ఆదరణ

### - మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి.

**మంచిర్యాల టౌన్,సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణం లోని వేముల బస్తీ, గోపాల్ వాడలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి స్థానిక నాయకులతో కలిసి ఇంటి ఇంటికి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బిజెపి



సభ్యత్వ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుందని ప్రజలు అందరూ స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు.ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ అయిన బీజేపీ పార్టీలో సభ్యత్వం కోసం ప్రతి ఒక్కరు 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వండని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి లో అందరం భాగస్వామ్యం అవ్వడానికి ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని రఘునాథ్ కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వేంకటేశ్వర రావు, ఎలగందుల కృష్ణ మూర్తి, మేన సూరి, రాజ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే అభివృద్ధి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

విద్యతోనే జ్ఞానం సంస్కారం వస్తుందని.ఎంఆర్పిఎస్.ఎం ఎస్పీ జాతీయ నాయకులు కవి రచయిత గాయకుడు రేగుంట కేశవరావు



అన్నరు, జిల్లాకేంద్రంలోని సాయిబాబా మందిరంలో ప్రముఖ కవి గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం కు ముఖ్యఅధితిగా హాజరై గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ జాషువ దళితకవిగా సమాజంలో మార్పు కోసం గబ్బిలం.కావ్యన్ని రచించారని. సమాజంలో కుల వివక్షత రూపుమాపడనికి కృషి చేసినరని.కుల వివక్షతకు గురైన ప్రతినిత్యం సమాజంపై పోరాటం చేసారని.అన్నరు జాషువా. దిగ్గజం కవి కోకిల కవి విశారద .లాంటి ఎన్నో బిరుదులు పురస్కారలు పొందినరని. ఆయన సేవలను కొనియాడారు.నేటికి సమాజంలో కులవివక్షత ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గుర్రం జాషువా రచించిన గబ్బిలం కావ్యంలోని పద్యాలను అలవొకగా పఠించి సభికులను మంత్రముగ్దులను చేశారు.అనంతరం సంస్థ సభ్యులు కేశవరావు ను పూలమాల శాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో అకసం అధ్యక్ష కార్యదర్శిలు నల్లగొండ రమేష్ శ్రీరామ్ సత్యనారాయణ గౌరవ అధ్యక్షుడు గుర్రాల వెంకటేశ్వర్లు గౌరవ సలహాదారు లు మాడుగుల నారాయణ మూర్తి.ప్రచార కార్యదర్శి చిలుకూఈ రాధాకృష్ణ చారి నగోరావ్ మధుకర్ శర్మ ఢిల్లీ విజయ్ కుమార్ విష్ణు పాల్గొన్నారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కేజీబీవీ విద్యార్థులు

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో ఆదివారంసెన్సి చుక్క ధర్మరాజు మెమోరియల్ ఆధ్వర్యంలో తిరుమల గార్డెన్లో నిర్వహించిన నేషనల్



కరాటే పోటీలో ఖానాపూర్ కేజీబీవీ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. మాస్టర్ ఆరిఫ్ ఖాన్, శివకుమార్, నారాయణ విద్యార్థులు బాణావత్. కీర్తన, హరిప్రియ, గౌతమి, సాయి కృష్ణ ,సంజన, శాంతి ప్రియ ,అర్చన, కావేరి ,మాధవి తదితరులు మెడల్ సాధించారు.

## వైద్యం వికటించి వివాహిత మృతి

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలోని పి ఎం పి వైద్యం వికటించి ఒక వివాహిత నిండు ప్రాణాలు కోల్పోయింది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం నస్పూర్ నాగార్జున కాలనీ కి చెందిన చింతం శ్రీలత (24) కు గత రెండు రోజులుగా జ్వరం వస్తుండడంతో స్థానికంగా ఉండే పి.ఎం.పి దగ్గరకు వెళ్లారు, సదరు పి ఎం పి పారాసిటమాల్ ఇంజక్షన్, అనంతరం మరో ఇంజక్షన్ వేయడంతో బాధతురాలు చలితో బాధపడుతూ, వాంతులు విరోచనాలై మరింత అస్తవ్యస్తకు గురైంది. దీంతో ఆమె భర్త రాజు మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు, పరిస్థితి విషమించిందని కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పినారు. కరీంనగర్ లో వైద్యులు పరిస్థితి విషమించిందని, హైదరాబాద్ తీసుకెళ్ళమని, వైద్య పరీక్షలు చేయగా ఆదివారం సుమారు సాయంత్రం ఐదు గంటలు డాక్టర్ బ్రెయిన్ డెడ్ అయిందని వివాహిత కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

## ఐఎఫ్టియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ విజయవంతం చేయండి - సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు: డి బ్రహ్మానందం




**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఎస్ సి సి డబ్ల్యూ యు – ఐఎఫ్టియు) పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి గజ్జి. మల్లేష్ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి బ్రహ్మానందం పాల్గొని మాట్లాడుతూ..నాలుగు లేబర్ కోడ్ లు, మూడు నేర చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ. ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు లో భాగంగా, నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు, మూడు నేర చట్టాలను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలైనట్టి బొగ్గు గనులు, రైల్వే, ఎల్ ఐ సీ,టెలికాం, బీ ఎస్ ఎన్ ఎల్, బ్యాంకింగ్, తదితర వాటన్నింటిని ప్రైవేట్ పరం చేయడం, పెట్టుబడిదారులకు అమ్మివేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని, సింగరేణి కాంట్రాక్ట్ %ం% అవుట్ సోర్సింగ్, వేతనాలు పెంచాలి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులు ఎలాంటి హక్కులు లేకుండా శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పని చేయాల్సిన రోజులు వస్తాయి. ఇప్పటికే అనేక పరిశ్రమల్లో బోనస్, పెన్షన్, ఈ.ఎస్.ఐ, ఈ.పీ.ఎఫ్, పని భద్రత అమలు కావడం లేదు. ఇప్పటికైనా కనీస వేతనల జీ.ఓ ల తో పాటు, పెండింగ్ లో ఉన్న 73 షెడ్యూల్డ్ రంగాలకు సంబంధించిన జీ. ఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడుదల చేయాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా లో చెల్లించినట్లు వేతనాలు చెల్లించాలని, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 30 న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా ను ఏర్పాటు చేయడం జరుగుతుంది, ఈ ధర్నా లో అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సంవత్సరాల కొద్ది కనీస వేతనాలు లేక,పని స్థలాలలో సౌకర్యాలు లేక,వెట్టి చాకిరీ చేస్తూ శ్రమ దోపిడికి గురి అవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటేష్, నర్సయ్య, అప్పారావు, నాగరాజు, మల్లయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో భాగంగా కుర్మపల్లిలో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే వివేక్

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు కుర్మపల్లిలో ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు, అలాగే బైర శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పనస రాజు, రామకృష్ణపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, అబ్దుల్ అజీజ్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు, బండిప్రభాకర్

**బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్,**



బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో, టి పి సి సి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్, బండి ప్రభాకర్ యాదవ్, మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్, బత్తుల సుదర్శన్. ఎమ్మెల్యే, గడ్డం వినోద్ మీద చేసిన ఆరోపణలు అవాస్తవమని బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధులు సమకూర్తున్నారని ఇది చూసి తట్టుకోలేక ఎక్కడ వారి పార్టీ భూస్థాపితం అవుతుందని భయంతో ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, కాంగ్రెస్ నాయకులు ఇవి చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని వారు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్,శ్వేతా శ్రీధర్ మాట్లాడుతూ, ప్రజల ఆశ జ్యోతి కార్మిక, నాయకుడు, కాక వెంకట స్వామి పేరును నూతన కూరగాయల మార్కెట్కి పెట్టడానికి ఉన్న అభ్యంతరం ఏంటో బీఆర్ఎస్ నాయకులు తెలపాలని, మండిపడ్డారు. గత పాలకులు పది సంవత్సరాలలో చేయని పనులు పది నెలలు నుంచి చేసి చూపుతున్న మహానేత గడ్డం వినోద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన సంస్కార్ పాఠశాల విద్యార్థులు.




**భైంసా టౌన్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో స్పోర్ట్స్ కరాటే దు అసోసియేషన్ ఆధ్వర్యంలో సెన్సాయ్ చుక్కా ధర్మరాజు జ్ఞాపకార్థం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో భైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాల విద్యార్థులు శ్రీరాముల ప్రణీత్ రాజ్ అండర్ – 10 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు.అదేవిధంగా శ్రీరాముల కృషిక అండర్ – 8 విభాగంలో నాలుగవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు.ఈ పతకాలను తెలుగు రాష్ట్రాల జె కె ఎ చీఫ్ సెన్సయ్ రాపోలు సుదర్శన్,నిర్మల్ జిల్లా అధ్యక్షులు కొండ శ్రీకాంత్ అందజేశారు.ఈ సందర్భంగా సంస్కార్ పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలు, ఆత్మరక్షణ విద్య అయిన కరాటే,యోగా లాంటివి నేర్పడం వలన ఆరోగ్యంగా ఉండడంతో పాటు చదువులో రాణిస్తారని అన్నారు.

## మార్నింగ్ వాక్ లో భాగంగా కుర్మపల్లిలో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే వివేక్

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు కుర్మపల్లిలో ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు, అలాగే బైర శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పనస రాజు, రామకృష్ణపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, అబ్దుల్ అజీజ్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.